వేడుకలకు వేళాయె..

క్రిస్మస్, న్యూఇయర్ వేడుకలకు హోటళ్లు ముస్తాబు
ఇతర రాష్ట్రాల నుంచి సెలబ్రిటీల ఆహ్వానం
యువతను ఆకట్టుకునేందుకు వ్యాపారుల ప్రయత్నాలు

హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త: నగరంలో ముందుగానే క్రిస్మస్,న్యూఇయర్ వేడుకల అడావిడి మొదలైంది. ముందుగానే క్రిస్టమస్ పండుగ ఉండటంతో అన్ని హోటల్స్‌లో కేక్ మిక్సింగ్ తయారీతో ఆకట్టుకుంటున్నారు. కొందరు సెలబ్రిటీలను ఆహ్వానిస్తుండగా, మరి కొందరు సొంత చెఫ్‌లతో కేక్ మిక్సింగ్ తయారు చేస్తున్నారు. ప్రతిఏడాది డిసెంబర్ రెండో ఆదివారం క్యాండిల్ లైట్ సర్వీస్‌తో ప్రారంభంకాగా క్రిస్మస్ వేడుకలు నిత్యం చర్చిల్లో గీతాలాపనలతో మారుమ్రోగుతున్నాయి. ప్రత్యేక సంగీతాలాపనతో నగరంలోని సికింద్రాబాద్ సెంటినరీ బాపిస్ట్ చర్చి, ఎస్సీజీ చర్చిల్లో పత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేడుకలు ఆధికారికంగా ప్రారంభం కావడంతో షాపింగ్‌సందడి కూడా మొదలైంది. నగరంలోని షాపింగ్ మాల్స్‌లో రకరకాల క్రిస్మస్ ట్రీలు, స్టార్ డెకరేషన్ ఐటమ్స్ విద్యుత్ వెలుగులతో ఇప్పటికే కొనుగోలు దారులను ఆకట్టుకుంటున్నాయి. సినీతారలు, రాజకీయ ప్రముఖులు కేక్‌మిక్సింగ్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మరోవైపు స్టార్‌హోటల్స్, ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లు కొత్త సంవత్సర వేడుకలను ప్రత్యేక నిర్వహించడానికి సన్నదమౌతున్నారు. డిసెంబర్ 31తో ఈసంవత్సరానికి ముగింపు పలికి నూతన ఏడాదికి స్వాగతం పలికేందుకు హోటల్స్ నిర్వాహకులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

ముందస్తుగా న్యూఇయర్ జోష్.. నగరంలో న్యూఇయర్ వేడుకలు ప్రతిసారి అంగరంగ వైభవంగా జరుగుతాయి. నగరంలోని యువత పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పడానికి సిద్ధమైతుంది. ఈ అవకాశాన్ని మార్కెట్ చేసుకోవడానికి వివిధ వ్యాపార, వాణిజ్య వర్గాలు యువతను ఆకర్షించుకోవడానికి భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్‌కు చెందిన స్టార్స్ తీసుకువచ్చి కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విశ్వనగరంగా ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్న హైదరాబాద్‌కు రోజురోజుకూ క్రేజీ పెరుగుతుంది. ఇటీవలే నగరంలో మెట్రో రైలు, ఇంటర్నేషనల్, ఎంటర్‌పేన్యూర్ షిప్ (ఐఈఎస్) రెండిటిని ఒకే సారి నిర్వహించి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది. దీంతో ప్రస్తుతం స్టార్ హోటల్స్, క్లబ్ హౌజ్‌లు న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించుకో వడానికి సినిమా స్టార్లతో ముందస్తుగా అగ్రిమెంట్లు కుదుర్చుకున్నాయని తెలుస్తుంది.

క్రిస్మస్ వేడుకల్లో డ్రైఫ్రూట్స్‌కు ప్రత్యేక స్థానం..

కేక్‌లు మిఠాయిల స్థానాన్ని డ్రైఫ్రూట్స్ ఆక్రమిస్తున్నాయనేది మార్కెట్ నిపుణుల మాట. నూతన సంవత్సర వేడుకల్లో డ్రైఫ్రూట్‌కు ఉన్నతాదాయ వర్గాలు రెడు దశాబ్దాల క్రితమే స్థానం కల్పించారు. సాధారణ మధ్య తరగతి ప్రజలు సైతం ఇదే బాట పట్టడం తాజా మార్పు. ప్రత్యేకంగా చిన్న బాక్స్‌ల్లో అలంకరించిన అంజూరాలు, కాజు,బాదం, పిస్తా, వాల్‌నట్స్, ఖర్జూరాలతో ప్యాక్ చేస్తు న్నారు. అనుబంధాలను పెంచడంతో పాటు ఆరోగ్య సందేశాన్ని మోసుకొ స్తున్న డ్రైఫ్రూట్ గిఫ్ట్‌బాక్స్‌లకు పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తుంది. పండుగ సీజన్‌ను దృష్టిలో హోల్‌సెల్ వ్యాపారులు టన్నుల కొద్ది సరుకు దిగుమతి చేసుకుంటున్నారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలనుండి లక్షల సంఖ్యలో డిజైన్ల బహుమతుల పెట్టెలు నగరానికి వస్తున్నాయి. ఆన్‌లైన్ ఆఫర్ల మోత మోగుతుందడంతో నగర వాసులు పెద్దఎత్తున ఆర్డర్లు ఇస్తున్నారు. కార్పొరేట్,ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నుండి పెద్దఎత్తున ఆర్డర్లు వస్తున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఒక్కో గిఫ్ట్‌ప్యాక్ 150 నుండి వెయ్యి వరకు పలుకుతుందని తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, ఇరాక్, గల్ఫ్, అమెరికా యూరప్‌ల నుండి దిగుమతి అయ్యే డ్రైఫ్రూట్స్‌కు నగరంలో డిమాండ్‌కు ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు ఆహార వస్తువులు పంపిణీ

చార్మినార్, డిసెంబరు 23 ప్రభాతవార్త : హైదర్‌గూడకు చెందిన జనహిత వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకరాలు, బిజెపి రాష్ట్ర నాయకురాలు కొమ్మడిరెడ్డి ఉమేష్ రెడ్డి శనివారం బుద్వేల్‌లోని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఇహార వస్తువుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఉమామహేశ్వర్‌రెడ్డి టిబి పేషంట్లకు పది నెలలు ఈ కార్యక్రమానికి శ్రీ కారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అత్తపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ మాట్లాడుతూ సమాజంలో వెనుక బడిన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న టిబి వ్యాధి గ్రస్తులకు ఇలాంటి సంస్థలు సహాయాన్ని అందించటం గొప్ప విషయమని తెలిపారు. ఉమావహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ప్రీతి రెడ్డి, వనిత రెడ్డి, విజయలక్ష్మి, ప్రతిమ, కాడే ఎం. సుధాకర్, పలువురు పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

ఆసియా న్యూ ఇయర్ జోష్‌కు మోడల్స్‌ల రిహార్సల్స్

ఐటి ఉద్యోగి హత్య కేసులో నలుగురు అరెస్ట్

చార్మినార్, డిసెంబరు 23 ప్రభాతవార్త : ఆస్తి వివాదాలు కారణంగా హైదరాబాద్ పాతబస్తీలో ఓ ఐటి ఉద్యోగిని హత్య చేసిన సంఘటనలో కామాటిపుర పోలీసులు నలుగురు వ్యక్తులను శనవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ నెల 20వ తేదీన ఐటి ఉద్యోగి బాసిత్ అలీ అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన విషయం విధితమే. కాగా పోలీసుల విచారణలో బాసిత్ అలీని హత్య చేసినట్లు తేలింది. ఇన్‌స్పెక్టర్ కొమరయ్య కథనం ప్రకారం.. పాతబస్తీ ఫత్తే దర్వాజ ప్రాంతానికి చెందిన మీర్ బాసిత్ అలీ (30) ఐటి ఉద్యోగి. బాసిత్ అలీకి రెండవ భార్యతో గొడవలు జరుగుతుండగా ఈ నెల 22వ తేదీన వేరే మహిళతో వివాహం జరగవలసి ఉంది. కాగా బాసిత్ అలీకి అమ్మమ్మ అయిన షాకేరా బేగంతో ఆస్తి వివాదాల గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 20వ తేదీన బాసిత్ అలీని హత్య చేసిన కేసులో పోలీసులు శుక్రవారం సాకేరా బేగం (39),సయ్యద్ ఇర్ఫాన్ ((30), ఎస్.శివకుమార్,సయ్యద్ అజీం (18)లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కామాటిపుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

టీఎస్‌సెట్ - 2022 నోటిఫికేషన్ విడుదల

ఈ నెల 30 నుంచి దరఖాస్తుల స్వీకరణ

తార్నాక, డిసెంబర్ 23 ప్రభాతవార్త: టీఎస్‌సెట్ 2022 నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ నెల 30 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ మేరు ఓ.యూ అధికారులు షెడ్యూల్డ్ విడుధల చేశారు. టీఎస్‌సెట్ పరీక్షలు 2023 మార్చిలో ఉంటాయి. రాష్ట్రంలోని వర్సిటీ, డిగ్రి కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్‌గా ఉద్యోగ అర్హత కోసం నిర్వహించే ఈ పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయని సెట్ కన్వీనర్ ప్రొ. మురళీ కృష్ణ పేర్కొన్నారు. పేపర్1లో మొత్తం 100 మార్కులతో 50 ప్రశ్నలు ఉంటాయని పేపర్2లో 100 ప్రశ్నలతో 200 మార్కులకు నిర్వహిస్తామని చెప్పారు. ఒక్కో పేపర్‌కు మూడు గంటల పరీక్ష వ్యవధి ఉంటుందని వివరించారు. మొత్తం 29 సబ్జెక్టుల్లో నిర్వహించే ఈ పరీక్షకు ఈ నెల 30 నుంచి ఆన్‌లైన్ ద్వార దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. త్వరలో జూనియర్ లెక్చరర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలను భర్తీ చేయనున్న నేపథ్యంలో సెట్ నోటిఫికేషన్ జారీ చేశారు.

అంతరాష్ట్ర చైన్ స్నాచింగ్ నేరస్థుడి అరెస్టు

కెపిహెచ్‌బికాలనీ, డిసెంబర్ 23, ప్రభాతవార్త : ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేస్తూ చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న అంతరాష్ట్ర చైన్ స్నాచర్‌ను కెపిహెచ్‌బి పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం కెపిహెచ్‌బి కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ నెల 19వ తేదీన కెపిహెచ్‌బి కాలనీలోని ఈడబ్ల్యూఎస్ 105లో నివాసం ఉంటున్న భీమ్‌రెడ్డి వెంకట యజుకుమారి తన ఇంట్లో తులుపులు తెరిచి ఉంచి బట్టలు మడత పెడుతుండగా ఇంతలో తలకు టోపి పెట్టుకున్న గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించగా ఆమె ఎవరు అని ప్రశ్నిస్తూన్న వెంటనే ఆమె ముఖంపై స్ప్రే చేసి ఆమె మెడలోని 23గ్రాముల సింగిల్ లైన్ బంగారు గొలుసు (పుస్తెలతాడు) లాక్కున్నాడు. వెంటనే ఆమె దొంగ దొంగ అంటూ అరుస్తుండగా ఆమెను గట్టిగా పిడికిలితో కొట్టి తోసేసి పారిపోయాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కెపిహెచ్‌బి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుండగా దొంగతనానికి పాల్పడిన నిందితుడు కసిరెడ్డి శ్రీను (40) పీజీ కాలనీ సంతోష్ బాయ్స్ హాస్టల్ దగ్గర అనుమాస్పదంగా తిరుగుతూ పోలీసులకు చిక్కినట్లు వారు తెలిపారు. కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ సిబ్బంది చాకచక్యంగా నిందితున్ని పట్టుకొని బంగారు గొలుసును స్వాధీనం చేసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ బి.కిషన్‌కుమార్, క్రైమ్ సిబ్బందిని ఏసీబీ అభినందించారు.

దేశానికి సుపరిపాలన అందించిన ఘనత వాజ్‌పేయ్‌దే

మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విద్యాసాగర్‌రావు, డికె అరుణ, రాంచందర్‌రావు, హాసీనా తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త: అటల్‌బిహార్ వాజ్‌పేయ్ పాలన అనన్య సామాన్యమని, అనితర సాధ్యమని మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు అన్నారు. ఈమేరకు శుక్ర వారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో పాత్రికేయురాలు డాక్టర్ షేక్ హాసీనా రచించిన భారత రత్న అటల్‌బిహార్ వాజ్‌పేయ్ పుస్తకాన్ని, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికే అరుణ, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈసం దర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ ప్రస్తుతం మోదీ ప్రభుత్వం నినదిస్తు న్న సబ్‌కాసాత్ సబ్‌కా వికాస్‌కి మాజీ ప్రధాని అటల్ ప్రేరణ అని కొనియా డారు. 23పార్టీలను ఏకం చేసి దేశానికి సుపరిపాలన అందించి న ఘనత వాజ్‌పేయ్‌దని కొనియాడారు.

పేద ప్రజలకు అందుబాటులో మల్టీపర్‌పస్ ఫంక్షన్ హాళ్లు : మంత్రి తలసాని

పాటి గడ్డలో మల్టీపర్‌పస్ ఫంక్షన్ హాల్ పనులను వేర్యవేక్షిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: పేద ప్రజలపై ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో మల్టీపర్‌పస్ ఫంక్షన్ హాల్‌ను నిర్మిస్తున్నామని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం బేగంపేట్ డివిజన్‌లోని పాటిగడ్డలో 5.90 కోట్లతో నిర్మిస్తున్న మ ల్టీపర్‌పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులను మంత్రి తలసాని అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పేద ప్రజలు శుభకార్యాలు, జరుపుకునేందుకు లక్షలు వెచ్చించ కుండా అతి తక్కువ ఖర్చులతో ఫంక్షన్ హాళ్లను నిర్మించి ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ కార్పోరేటర్ మహేశ్వరీ, మాజీ కార్పోరేటర్ తరుణి, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఇ.అనీల్ తదితరులు పాల్గొన్నారు.

రామానంద తీర్థలో ఘనంగా పివి వర్ధంతి

బేగంపేట డిసెంబరు 23,ప్రభాతవార్త : బేగంపేట బ్రాహ్మణవాడీ లైన్ నెంబరు 9లోని స్వామి రామానందతీర్థ మెమోరియల్ కమిటీలో శుక్రవారం భారత మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు 18వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీ.వీ. తనయ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తన తండ్రి పీ.వీ నర్సింహారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీ.వీ.సేవలను స్మరించారు. ఈ సందర్భంగా చిన్నారులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సురభి సోలార్ ఎనర్జీ డైరక్టర్ శేఖర్ మారంరాజు, మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ వాసుకి ఉపాధ్యాయులు చిన్నారులు పాల్గొన్నారు.

నెక్లెస్ రోడ్డులో పివికి నివాళ్లు అర్పిస్తున్న చిన్నారులు, పివి కూతురు వాణిదేవి

అనువాద కవిత్వాన్ని ప్రోత్సహించాలి

తెలంగాణ సాహిత్య అకాడమి అధ్యక్షులు జూలూరి గౌరీ శంకర్
డాక్టర్ కొండపల్లి నీహారిణి కాలప్రభంజనం కవితా సంపుటి అనువాద ఆవిష్కరణ

టెంపెస్ట్ ఆఫ్ టైమ్ ను ఆవిష్కరిస్తున్న జూలూరి గౌరీ శంకర్ తదితరులు

ధర్నాచౌక్, డిసెంబర్ 23, ప్రభాతవార్త: అనువాద కవిత్వాన్ని ప్రతి ఒక్కరూ చదివి ప్రోత్సహించాలని తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు జూలూరి గౌరీ శంకర్ అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలోని హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సాహిత్య వేదికపై డాక్టర్ కొండపల్లి నీహారిణి రచించిన కాలప్రభంజనం కవితా సంపుటిని ఎలనాగ అనువాదం చేసిన టెంపెస్ట్ ఆఫ్ టైమ్ ను ఆయన ఆవిష్క రించారు. ఈ సందర్భంగా గౌరి శంకర్ మాట్లాడుతూ కొండపల్లి నీహారిణి అమెరికా నుండి ఇంగ్లీష్ సామిత్యాన్ని తీసుకురావటమే కాకుండా తెలుగు సాహిత్యాన్ని అమెరికాకు అందించిన గొప్ప రచయిత అని కొనియాడారు. తెలంగాణ కవిత్వానికి కూడా తెలంగాణ దిక్సూచి లాంటిదని, తెలంగాణ సాహిత్యం నోబెల్ బహుమతి వచ్చేందుకు అత్యంత సమీపంలో ఉందని అన్నారు. ఈ సందర్భంగా కాలప్రభంజనం రచయిత డాక్టర్ కొండపల్లి నీహారిణిని, అనువాద కర్త ఎలనాగను ఆయన అభినందించారు. ప్రముఖ కవి, విమర్శకులు ఏనుగు నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయితలు అమ్మంగి వేణుగోపాల్, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, కాంచనపల్లి గోవర్ధన్, గురిజాల రామశేషయ్య, కొండపల్లి వేణుగోపాలరావు, కందూరి శ్రీరాములు పాల్గొన్నారు.

జేజేబి యాక్ట్ గురించి తెలుసుకోవాలి

పిల్లల పట్ల ప్రేమతో వ్యవహరించాలి: జస్టిస్ హరేకృష్ణభూపతి

సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి హరేకృష్ణభూపతి

ఎల్.బి.నగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: జూనియర్ జస్టిస్ బోర్డు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హరేకృష్ణభూపతి సూచించారు. రంగారెడ్డి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి ఏ.శ్రీదేవి అధ్యక్షత శుక్రవారం జరిగిన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు హరేకృష్ణభూపతి ముఖ్య అతిథిగా హాజరై జూనియర్ జస్టిస్ బోర్డ్ ట్రైనింగ్ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలపై ప్రేమ భావంతో ఉండాలని, కఠినంగా వ్యవహరించ కూడదని తెలిపారు. జువైనల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ గర్ల్స్ హోమ్ సూపరిండెంట్ మైథిలి, దిశా ఎన్జీవో డైరెక్టర్ దివ్య, అబ్జర్వేషన్ హోం ఫర్ బాయ్స్ సూపరింటెండెంట్ సయ్యద్ అఫ్జల్‌షా అలీ, రంగారెడ్డి జిల్లా జేజేబి డైరెక్టర్ పి. శ్యామలాదేవి, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్స్ పోలీస్ సిబ్బందికి, జోనల్ జస్టిస్ బోర్డ్ ప్యానల్ లాయర్లకు, జువెనల్స్ పైన పనిచేస్తున్న ఎన్జీవోస్కు అవగాహన కల్పించామన్నారు. మెట్రోపాలిటన్ సెషన్ జడ్జి ఆర్.తిరుపతి, ఏసీపీ ఎల్బీ నగర్ ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, పోలీస్ అధికారులు, లాయర్లు, ఎన్జీవోస్ పాల్గొన్నారు.

సైబర్‌సిటీ సర్కిల్ విద్యుత్ ఫ్యూజ్ ఆప్ కాల్

సెంటర్ల ఫోన్ నెంబర్లు: ఎస్ఈ వెంకన్న

హైదరాబాద్, డిసెంబరు 23ప్రభాతవార్త: టీఎస్ఎస్పీడీసీఎల్ సైబర్‌సిటీ సర్కిల్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో సమస్యలు నెలకొంటే వినియోగదారులు సెక్షన్ల ఫ్యూజ్‌ఆప్ కాల్ సెంటర్ల తోపాటు సైబర్‌సిటీ కంట్రోల్ రూం ఫోన్‌నెంబర్లలో సంప్రదించాలని ఎస్ఈ వెంకన్న ఓ ప్రకటనలో తెలిపారు. కెపిహెచ్‌బి సెక్షన్ 9490153506, బాలాజీనగర్ సెక్షన్ 9490610180, కొండాపూర్ సెక్షన్9490153516 అల్లాపూర్ సెక్షన్ 7382295953, వసంత్ నగర్ సెక్షన్ 7901090516, చందానగర్ సెక్షన్ 9490153510, తారానగర్ సెక్షన్ 9491045045, గచ్చిబౌలి 9490153513, ఇబ్రహీంబాగ్ సెక్షన్ 9493193119, నార్సింగి సెక్షన్ 9491370645, 9491292118 అదే విధంగా సైబర్ సిటీ కంట్రోల్ రూం 9493193149, 040-23431261 ఫోన్ నెంబర్లలో విద్యుత్ సరఫరాలో సమస్యలు ఉంటే సంప్రదించాలని ఎస్ఈ కోరారు.

మండల పూజకు ముస్తాబైన అయ్యప్ప స్వామి ఆలయం



బోరబండ సైట్ 2లో 14వ వార్షికోత్సవ మండల పూజకు ముస్తాబయిన హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం

యూసూఫ్‌గూడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త : బోరబండ ఎన్ఆర్ఆర్‌పురం సైట్ 2లోని శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం 14వ వార్షికోత్సవ మండల పూజ మహోత్సవం ఈనెల 24 శనివారం నుండి 26సోమవారం వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు జి లక్ష్మణ్‌గౌడ్ గురుస్వామి తెలిపారు. 24శనివారం ఉదయంనుంచే సుప్రభాత సేవ గణపతి హోమం అయ్యప్ప స్వామి వారి అభిషేకం లక్షపుష్పార్చన, మధ్యాహ్నం అన్నదాన శ్రీనువాస్ గురుస్వామి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదం, సాయంత్రం పడి పూజ కార్యక్రమం మంగళహారతి స్వాములకు అల్పాహారం 25వతేది ఆదివారం ఉదయం సుప్రభాత సేవ, గణపతి హోమం అయ్యప్ప స్వామి వారి అభిషేకం 108కలశములతో రుద్రాభిషేకం, మధ్యాహ్నం అన్నదాత శ్రీఆర్యాసతీస్ గురుస్వామి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదం సాయంత్రం 18కలశాలతో మహాపడిపూజ కార్యక్రమం, గోపాలకృష్ణ గురుస్వామి, సుందరం గురుస్వామి, సురేష్ శర్మ గురుస్వామి, రవిపూజారి, ప్రవీణ్ పూజారి ఆధ్వర్యంలో మహాపడిపూజ మంగళహారతి స్వాములకు అల్పాహారం, 26వతేది సోమవారం ఉదయమే సుప్రభాత సేవ, గణపతి హోమం, అయ్యప్ప స్వామి వారి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, అన్నదాత విజయ్‌గురుస్వామి, కృష్ణగురుస్వామి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదం, సాయంత్రం పురవీదుల్లో వైభవంగా అయ్యప్ప స్వామి వారి ఊరేగింపు, అల్పాహారం ఉంటుందని ఈవేడుకలకు హైదరాబాద్ టిఆర్ఎస్ అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటి గోపినాథ్, బోరబండ మా జీ కార్పొరేటర్ జి వనజ లక్ష్మణ్‌గౌడ్‌లు ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు.

వెంగళరావునగర్ శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి మండల పూజ మహోత్సవం

వెంగళరావునగర్ జిటియస్ కాలనీ ప్రధానరహదారిలోని శ్రీవీరాంజనేయ భవాని శంకర అయ్యప్ప స్వామి సాయిబాబా దేవస్థానంలో శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి వారి మండల పూజ మహోత్సవం ఈనెల 25 ఆదివారం, 26 సోమవారం నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 6గంటలకు మహా గణపతి హోమం, భజన కార్యక్రమం, మధ్యాహ్నం మహా నివేదన అన్నప్రసాదం ఉంటుందని 26వతేది సోమవారం సాయంత్రం శ్రీఅయ్యప్పస్వామి వారి గజారోహన రథోత్సవం ఉంటుంది. కావున అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందాలని దేవాలయం దేవదాయ ధర్మదాయ శాఖ చైర్మన్ చిన్నరమేష్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి జయరామయ్య, అన్నారు.

పార్టీ పదవులలో పాతబస్తీ కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలి

ఎఐసిసి ప్రధాన కార్యదర్శి దిగ్విజయ్ సింగ్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు వెంకటేష్

చార్మినార్, డిసెంబరు 23 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ పదవులలో పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులకు తగిన అవకాశం కల్పించాలని కోరుతూ ఎఐసిసి ప్రధాన కార్యదర్శి దిగ్విజయ్ సింగ్‌కు చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కె.వెంకటేష్ వినతి పత్రం అందజేశారు. పార్టీ కోసం పని చేస్తున్న నాయకులకు తగిన ప్రాధాన్యత ఇస్తామని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి దిగ్విజయ్ సింగ్ హామి ఇచా ్చరని వెంకటేష్ తెలిపారు. పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ట్యాక్సీ డ్రైవర్ల ఆవేదన సభ 28న

సైఫాబాద్, డిసెంబరు 23 ప్రభాతవార్త: ట్యాక్సీ డ్రైవర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 28న కొత్తపేటలని బాబూ జగ్జీవన్‌రామ్ ఆడిటోరియంలో 'డ్రైవర్ల ఆవేదన సభ' నిర్వహిస్తున్నామని ట్యాక్సీ డ్రైవర్ల ఐక్య వేదిక తెలిపింది. ఈ మేరకు ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ ఆవేదన సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను వేదిక ప్రతినిధులు సలా ఉద్ధీన్, బైరగోని రాజుగౌడ్, సతీష్, రామకృష్ణారెడ్డి, నంద, బాలరెడ్డి తదితరు లు అవిష్కరించి మాట్లాడారు. ఈ సభలో ప్రతి డ్రైవరు పాల్గొని తమ ఆవేదనను తెలియజేయాలని, అలాగే రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు పాల్గొని తమ అమూల్యమైన సలహాలను, సూచనలను అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన 8 సంవత్సరాలు గడిచిందని, ఇప్పటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రైవర్ల సమస్య లను పట్టించుకోలేదని ఆరోపించారు. డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, డిజిటల్ మీటర్ టాక్సీ విధానం తీసుకు రావాలని, లేని పక్షంలో ప్రభుత్వమే ఒక యాప్‌ను తయారు చేయా లని, ఇతర రాష్ట్రాల వాహనాలను కట్టడి చేయాలని, వైట్ ప్లేట్ వ్యాపారాన్ని అరికట్టాలన్నారు.

కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తాం

ఎఐటియుసి జాతీయ మహాసభలలో అమోదించిన తీర్మానాలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎం.డి.యూసఫ్. చిత్రంలో ఎస్.బాల్‌రాజ్. చిత్రంలో ఎస్.బాల్‌రాజ్, ఎం.నర్సింహా, పి.ప్రేమ్‌పావని, బి.వెంకటేశం

సైఫాబాద్, డిసెంబరు 23 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపైన, జాతీయ కనీస వేతనం 25 వేల రూపాయల అమలుకై, 4 లెబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా భవిష్యత్తు ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎఐటియుసి జాతీయ, రాష్ట్ర నాయకులు ప్రకటించారు. ఇటీవల కేరళ రాష్ట్రంలో జరిగిన ఎఐటియుసి 42వ జాతీయ మహాసభలు సందర్భంగా పలు తీర్మానాలను అమోదించడం జరిగిందని శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ, రాష్ట్ర నాయకులు తెలిపారు. ఎఐటియుసి జాతీయ ఉపాధ్యక్షుడు మహ్మద్ యూసఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ కార్యవ

ప్రజల, అధికారుల సమన్వయంతో అభివృద్ధి పనులు

దానం నాగేందర్, పి.విజయారెడ్డి

ఖైరతాబాద్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: బస్తీల, కాలనీలలోని స్థానిక ప్రజల, అధికారుల సమన్వయంతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ పి.విజయారెడ్డిలు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు రోడ్డు పనులకు స్థానికంగా గావించారు. పలు సమస్యలను స్థానికంగా కొందరు వారి దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు ఎలాంటివి ఉన్నా వాటిని పరిష్కరించేందుకు ఇప్పటికే సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని వెనువెంటనే వాటి పరిష్కారమార్గానికి కేంద్రీకరిస్తున్నామని నాగేందర్, పి.విజయారెడ్డిలు వేర్వేరుగా సమాలోచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, ఖైరతాబాద్ నాయకులు, మహిళా కార్యకర్తలు ప్రభృతులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ పేద కుటుంబాలకు కిట్స్ పంపిణీ: ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్ నియోజకవర్గం పలు డివిజన్‌లలో అక్కడక్కడ ఉన్నటువంటి పేద క్రిస్టియన్ కుటుంబాలకు "క్రిస్మస్ కిట్స్"ను ఎమ్మెల్యే దానం నాగేందర్ పంపిణీ చేశారు. ఇప్పటికే ఇటీవల పలు చర్చిలలోని ఫాదర్స్, అదేవిధంగా అధికారులతో కలిసి కిట్స్‌ను అందచేయడం జరిగింది. కేవలం కొన్ని ప్రాంతాలలో ఇవ్వాల్సి ఉన్న మేరకు పూర్తి దశకు చేరుకుని కిట్స్‌ను అందచేయాలని నాగేందర్ సంకల్పంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరో రెండు రోజుల్లో క్రిస్మస్ పండుగ సమీపిస్తున్న తరుణంలో అందరికి కిట్స్‌ను అందించాలనేది ఆయన లక్ష్యంగా పెట్టుకున్నట్లు కొందరు క్రిస్టియన్ సోదరులు, మరికొందరు అధికారులు చెబుతున్నారు.

శభరిమలైలో అన్నదాన నిర్వాహణకు ఏర్పాట్లు

అన్నదాన బ్రోచర్‌ను విడుదల చేస్తున్న బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణగురుస్వామి

గోషామహల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈయేడు కూడా శభరిమలైలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణగురుస్వామి, విజయ్ బాస్కర్, ఎం.రాకేష్‌లు తెలిపారు. ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ సంస్థ కార్యాలయంలో అన్నదాన బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16ఏళ్ల్లుగా శబరిమలై నీలక్కల్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రతి రోజు లక్షమంది అయ్యప్పస్వాములకు అల్పాహారం,అన్నదానం చేయనున్నట్లు తెలిపారు.కొత్త సంవత్సరం జనవరి 6 నుంచి 14 వరకు అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.గత రెండేళ్లుగా అయ్యప్ప స్వామి దేవాలయాన్ని దేశ, విదేశీ పూలతో అత్యంత విశేషంగా ఉందన్నారు. ప్రతిరోజు 200 వందల 300 మంది అయ్యప్ప స్వాములకు అన్నదాన, అల్పాహారం అందచేయనున్నట్లు తెలిపారు.ఈసమావేశంలో బాస్ సంస్థ ప్రతినిధులు సి.ఎ.అనిల్‌కుమార్,విజయేందర్‌రెడ్డి,సంతోష్, రమేష్,హరికృష్ణ,ప్రభుసింగ్,రితేష్ పాల్గొన్నారు.

25న తెలుగు భాషోపాధ్యాయుల సమ్మేళనం

తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

నాంపల్లి, డిసెంబరు 23 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ఈ నెల 25 ఆదివారం ఉదయం 10.30నుండి రాత్రి 6గంటల వరకు బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో తెలుగుభాష వర్తమానస్థితి-మన కర్తవ్యం ప్రధాన ఇతివృత్తంగా తెలుగు భాషోపాధ్యాయుల సమ్మేళనం రాష్ట్రవ్యాప్తంగా విచ్చేయనున్న 200మంది ఉపాధ్యాయులతో నిర్వహిస్తున్నట్లు సారస్వత పరిషత్తు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, డా. జె.చెన్నయ్యలు శుక్రవారం ఉదయం పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సూచనలమేరకు బాలబాలికల్లో సృజనాత్మకత, భాష, భాషమీద అభిమానం, సాహిత్యంపై అభిరుచి పెంచడానికి ఎలాగా అనే అంశంపై బాలరచయితలను సంప్రదిస్తే అద్భుత అభిప్రాయాలు వెల్లడించారని, వాటిని పుస్తకరూపంలో తీసుకొస్తున్నట్లు వివరించారు.

తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి

తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియమితులైన పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానించిన గండిపేట్ మండల టీఆర్ఎస్ నాయకులు

నార్సింగి, డిసెంబర్ 23 ప్రభాతవార్త : జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలలో అనేక పసిడి పతకాలు సాధించి మువ్వన్నెల జెండాను రెపరెపలాడించిన గండిపేట మండలం కోకాపేట్‌కు చెందిన పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియమితు లయ్యారు. దీంతో గండిపేట్ మండల టిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతిని ధులు, కార్యకర్తలు చంద్రశేఖర్‌రెడ్డిని షాలువాలు, గజమాలలతో ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్చాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడి బాధ్యత రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పదవి నాకు వచ్చేందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతులు తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఈ పదవి నా బాధ్యతను మరింత పెంచిందని, నాపై స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రతినిధులు పెట్టుకున్న నమ్మకాన్ని మరింత పెంచుకునేందుకు, అంకిత భావంతో పని చేస్తానని తెలిపారు. చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానించిన వారిలో మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, గండిపేట్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, నార్సింగి మున్సిపల్ వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్, మణికొండ మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు, నాయకులు పొన్న రమేష్, నీలేష్ దూబే, మర్రి వేణుగోపాల్‌రెడ్డి, హరిశంకర్, ఏర్పుల కుమార్ తదితరులు ఉన్నారు.

ఉన్నత లక్ష్యాల సాధనతో తల్లిదండ్రులకు, విద్యాసంస్థకు గుర్తింపు తేవాలి

చెరుకుపల్లి భరత్‌సింహ్మారెడ్డి

చింతల్ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న భారతీయ జనతాపార్టీ మేడ్చెల్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి భరత్‌సింహ్మారెడ్డి, కళాశాల డైరెక్టర్ డా.కె.బుచ్చయ్యచౌదరి తదితరులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 23 ప్రభాతవార్త : విద్యార్థిదశనుండే ఒక లక్ష్యంతో నిరంతరం కష్టించి చదివి చదువుతున్న సంస్థకు, తల్లిదండ్రులకు గుర్తింపు తేవాలని భారతీయ జనతా పార్టీ మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి భరత్‌సింహ్మారెడ్డి సూచించారు. శుక్రవారం ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల వార్షికోత్సవ, నూతన విద్యార్థుల ఆహ్వానసభకు ఆయన కళాశాల డైరెక్టర్ డా. బుచ్చయ్య చౌదరితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు తమ పరీక్షల ఉత్తీర్ణతపై ప్రత్యేకదృష్టి పెట్టడం తోపాటు అనుకున్న లక్ష్యాల సాధనపై కూడా ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలని సూచించారు. ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్. బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధనలో ఎన్ఆర్ఐ విద్యా సంస్థలను ప్రత్యేకస్థానమన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించటంతో పాటు అనుకున్న లక్ష్యాల సాధనకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివనాగరాజు మాట్లాడుతూ రానున్న వార్షిక పరీక్షలలలో ఉత్తమప్రతిభను కనబర్చేందుకు ప్రత్యేకశ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, బోధన, బోధనేత సిబ్బందితో పాటు నాయకులు నాగదీప్‌గౌడ్, కృష్ణతేజ పాల్గొన్నారు.

అమ్మవారికి పూజలు నిర్వహించిన వడ్డేపల్లి

అమ్మవారి ప్రత్యేక పూజలు చేస్తున్న రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 23, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్‌లో బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆహ్వానం మేరకు పోచమ్మ అమ్మవారి 25వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే బొడ్రాయి మొదటి వార్షికోత్సవ కార్యక్రమం సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ కానుకల పంపిణీ



క్రిస్మస్‌కానుకలను అందచేస్తున బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

బేగంబజార్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: క్రిస్మస్ పండుగను,పురస్కరించుకుని ప్రభుత్వం అందిస్తున్న క్రైస్తవ సోదరులకు,సోదరీమణులకు,కానుకలను ప్రభుత్వ విప్, ఎం.ఎస్.ప్రభాకర్‌రావు, నాంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్‌లు అందచేశారు.రెడ్ హిల్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్ని క్రైస్తవులకు ప్రభుత్వం తరపున కానుకలను అందచేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్ అగర్వాల్, జాకీర్‌హుల్లాఖాన్, కె.దయానంద్, మనోహర్, లతీప్ తదితరులు పాల్గొన్నారు.

నాయకీ మోడల్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక సదస్సు

అతిథులకు నమూనాలను వివరిస్తున్న విద్యార్థులు

పేట్‌బషీరాబాద్,డిసెంబర్23 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి సుచిత్ర బ్యాంక్‌కాలనీలోని శ్రీ నాయకి మోడల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఫేర్‌ను నిర్వహించారు. ఈ సైన్స్ ఫేర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు, న్యాయనిర్జేతగా బీహెచ్ఈఎల్ రిటైర్డ్ జనరల్ మేనేజర్ వీరమణి, కరెస్పాండెంట్ వి.శ్రీనివాస్‌రావు హాజరై ప్రారంభించారు. సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు తయారు చేసిన నమూనాలను అతిథులకు వాటిపని తీరును వివరించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్ డివిజన్‌లో క్రిస్మస్ కానులక పంపిణీ

కానుకలను అందజేస్తున్న కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి

జీడిమెట్ల,డిసెంబర్23 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ కృషి కాలనీ కాలనీలో క్రిస్మస్ కానుకలను శుక్రవారం కార్పొరేటర్ హేమలత సురేష్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నిరుపేదలు కూడా పండుగను జరుపుకోవాలని సీఎం కేసీఆర్ కానుకలను తెలంగాణ ప్రజలకు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, యూత్ అధ్యక్షుడు జహంగీర్, శేషు, శేఖర్, శ్రీనివాస్, ప్రభాకర్, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా సమస్యలు పరిష్కారం

కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్

పాదయాత్రలో కార్పొరేటర్

అల్వాల్, డిసెంబరు 23 ప్రభాతవార్త: పౌర సదుపాయాలను ప్రణాళికాబద్ధంగా కల్పించడం జరుగుతుందని వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ తెలిపారు. శుక్రవారం ఆమె చిట్టెమ్మ నగర్‌లో పర్యటించి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. సిసి రోడ్లు ఇతర వసతులు కల్పించాలని కాలనీ వాసులు కార్పొరేటర్‌ను కోరారు. సమస్యలు అన్నింటికి త్వరలోనే పరిష్కారం చూపుతామని సబిత అనీల్ కిషోర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు క్రిష్ణరెడ్డి లక్ష్మణ్‌రావు సాయికుమార్ బిఆర్ఎస్ నేతలు సంతోష్ లక్ష్మణ్ ఉదయ్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం పరబ్రహ్మ స్వరూపం

జిల్లా పిసిసి అధ్యక్షుడు నందికంటి

అల్వాల్, డిసెంబరు 23 ప్రభాతవార్త: అన్నదానం పరబ్రహ్మ స్వరూపమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం ఓల్డ్ అల్వాల్‌లో అమావాస్య రోజును పురస్కరించుకుని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ మరియు నరేష్ కుమార్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిదిగా పాల్గొన్న నందికంటి శ్రీధర్ అన్నదానాన్ని ప్రారంభించారు. వైశ్య సంఘం ప్రతినిధులను ఈ సందర్భంగా ఆయన అభినందిచారు. ఈ కార్యక్రమంలో బచ్చు చంద్రశేఖర్ గుమ్మడవల్లి శ్రీనివాస్ నేలంటి శ్రీనివాస్ వీరేశం నాగేశ్వరరావు మహేష్‌గుప్త బాలకృష్ణ పాల్గొన్నారు.

ఉత్తమ బోధనలకు అద్భుత ఆవిష్కరణలు

ప్రముఖ సైంటిస్టు డా.డి.ఎస్ ప్రసాద్

హైదరాబాద్, డిసెంబరు 23 ప్రభాతవార్త : విద్యార్థులు అద్భుతమైన ఆవిష్కరణల దిశగా ఆలోచన చేయాలని దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు ఉత్తమమైన బోధనలను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ సైంటిస్టు డా.డి.ఎస్ ప్రసాద్ అన్నారు. గురువారం హబ్సిగూడలోని భాష్యం హై స్కూల్‌లో సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎక్స్పోను కొనియాడారు. విద్యార్థులచే ఆవిష్కరించిన సైన్స్ ప్రయోగాలు బాగున్నాయని, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన భూ భౌతిక, జంతు, వృక్ష శాస్త్రాలలో వచ్చిన మార్పులు ప్రయోగాలు విద్యార్థులు వివరించిన తీరు బాగుందన్నారు. జోనల్ ఇంచార్జ్ మార్కండేయులు, ప్రిన్సిపల్ దుర్గాదేవిలు పాల్గొన్నారు.

దళితులకు రక్షణ కల్పించి న్యాయం చేయండి

కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ,ఎస్టీ బాధితులు, వివిధ దళిత సంఘాల రాష్ట్ర నాయకులు

చిక్కడపల్లి డిసెంబరు 23 ప్రభాతవార్త: 'మా భూములను అన్యాక్రాంతం చేసి హత్యాయత్నం చేసినా కూడా పోలీసులు పట్టించుకోవడం లేదని, మాకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని పలువురు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. దళిత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్), తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్, జాతీయ అత్యాచారాల నిరోధక ఫోర్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఎన్ఏపిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎస్సీ,ఎస్టీ అత్యాచార సవరణ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మన్, సభ్యులను నియమించాలని, సిఎం అధ్యక్షతన హైపర్ కమిటీ వేసి దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు.

పేద ప్రజలకు సిఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో మేలు : ఎమ్మెల్యే సాయన్న

మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే సాయన్న

కంటోన్మెంట్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు మృత్యువాత పడకుండా కార్పొరేట్ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. 6వ వార్డు సిఖ్ విలేజ్‌కి చెందిన ఎం.జబ్బార్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 2.50 లక్షల ఎల్ఓసి పత్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే సాయన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్,తేజ్‌పాల్, సదానంద్ గౌడ్, జోడి బ్రదర్స్, నిత్యానంద్, పరశరామ్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే సాయన్న

కంటోన్మెంట్‌బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే జి.సాయన్న, బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు సూచించారు. శుక్రవారం బోర్డు కార్యాలయంలో ఎమ్మెల్యే సాయన్న సిఈఓను కలిసి పలు అంశాలపై చర్చించారు. కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనప్పటికి నామినేటెడ్ మెంబర్ రామకృష్ణ అడ్డుకుంటున్నాడని తన దృష్టికి వచ్చిందన్నారు. అభివృద్ధి కార్య క్రమాలపై రాజకీయం చేయకుండా అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని సిఈఓ మధుకర్ నాయక్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, నళిని కిరణ్, బిఆర్ఎస్ నాయకులు పనస సంతోష్, తేజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి వార్షికోత్సవ మహోత్సవం

వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న సత్యంశ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 23, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం ఫతేనగర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో బొడ్రాయి ప్రతిష్టించి మొదటి వార్షికోత్సవం సందర్భంగా టిపిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నారు. ముల్లోకాలను ఏలే ఆ జగన్మాత కరుణా కటాక్షాలు ఎల్లప్పుడు ప్రజలందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంఓల ఫేతేనగర్ స్టీల్ మార్కెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసమూర్తి, త్రిలోక్ అగర్వాల్, అనిల్‌గోయల్, ఇందర్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కె.రమేష్, తూమువేణు, దేవాలయ కమిటీ ప్రతినిధులు కె.మహేందర్, సూరజ్‌తివారి తదితరులు పాల్గొన్నారు.

పి.వి దేశసేవ అనితరసాధ్యం.. మరువలేనిది

తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

రవీంద్రభారతి, డిసెంబరు 23 ప్రభాతవార్త : సమాజంలో అన్నివర్గాలకు సమన్యాయం జరగాలన్న ఏకైకలక్ష్యంతో అనేక సంస్కరణలు, సంక్షేమ పథకాలు రూపొందించి, అమలులోకి తెచ్చిన మహనీయుడు, భారతదేశ ముద్దుబిడ్డ దేశ పూర్వ ప్రధాని పి.వి. నరసింహారావు అని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు నొక్కివక్కాణించారు. ఆయన సమైక్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, భారతదేశ ప్రధానిగా చేసిన ప్రజాసేవలు అనితరసాధ్యం, వెలకట్టలేని మరువలేనివన్నారు. పి.వి.నరసింహారావు 18వ వర్ధంతిని సందర్భంగా నెక్లెస్‌రోడ్‌లోని పి.వి.జ్ఞానభూమి వద్ద డా. వకుళాభరణం పి.వి. చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘననివాళులర్పించి ప్రసంగిస్తూ ఏపి రాష్ట్రం, కేంద్రంలో తొలిసారిగా బిసిలకు విద్యా ఉద్యోగరంగాల్లో రిజర్వేషన్లు అమల్లోకి తెచ్చిన, రాజకీయాల్లో గొప్పగా అవకాశాలు కల్పించిన ఘనత పి.వి.కే దక్కుతుందని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని మతాలను గౌరవిస్తున్నారు : నారాయణ

రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్లు అందజేస్తున్న బిఆర్ఎస్ నేతలు నారాయణ, రాము తదితరులు

అడ్డగుట్ట, డిసెంబర్ 23 ప్రభాతవార్త: తెలంగాణలో ముఖ్య మంత్రి కేసిఆర్ అన్ని మతాల వారికి సమాన గుర్తింపు ఇస్తున్నారని బిఆర్ఎస్ నాయకుడు బత్తుల నారాయణ తెలిపారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న సూచనల మేరకు శుక్రవారం మోండా డివిజన్‌లోని రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో పేద క్రిస్టియన్లకు నారాయణ చేతుల మీదుగా గిఫ్ట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎస్.రాము, బాల్‌రాజ్, శివకుమారి పాల్గొన్నారు.

కూనను పరామర్శించిన మంత్రి

బేగంపేట డిసెంబరు 23,ప్రభాతవార్త : ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన టీఆర్ఎస్‌పార్టీ నాయకులు కూన వెంకటేష్ గౌడ్ ను మంత్రి తలసాని బేగంపేట బ్రాహ్మణవాడీలోని కూన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట కార్పొరేటర్ మహేశ్వరి, తరుణి ఉన్నారు.

సికింద్రాబాద్‌లోని క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పిఎల్ శ్రీనివాస్, బిషప్ మోసెస్, ఆశీర్వాదం

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమోదించాలి

57 ఉప కులాల ఐక్యవేదిక అధ్యక్షుడు చింతల రాజలింగం

ఉప కులాల అర్థనగ్న ప్రదర్శనలో మాట్లాడుతున్న చింతల రాజలింగం

సైఫాబాద్, డిసెంబరు 23 ప్రభాతవార్త: పార్లమెంట్‌లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అమోదించి ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేయాలని తెలంగాణ ఎస్సీ 57 ఉపకులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం డిమాండ్ చేశారు. లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఎంపిలు, ఎమ్మెల్యేలను వారి, వారి నియోజవర్గాలలో తిరగనీయబోమని హెచ్చరించారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో 57 కులాలకు చెందిన వారు శుక్రవారం ట్యాంక్‌బండ్ వద్ద అర్థనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల రాజలింగం మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం 28 సంవత్సరాలుగా ఉద్యమిస్తున్నామని, ఎస్సీలో ఉన్న మాల, మాదిగలు ఎంతో అభివృద్ధి చెందారని మిగిలిన 57 ఉప కులాలు ఏలాంటి అభివృద్ధికి నోచుకోక దుర్భరదారిద్ర్య జీవితాన్ని గడుపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి నివేదికను కేంద్రానికి పంపి చేతులు దులుపుకున్నారని, బిజెపి తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని ప్రకటించి 8 ఏళ్ళు అవుతున్నదని, వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపించారు. దళిత బంధు పథ

వైభవంగా అయ్యప్పస్వామి పడి పూజ

బేగంబజార్,డిసెంబర్ 23 ప్రభాతవార్త: అయ్యప్ప స్వామి మహా పడి పూజ పాండు రంగా నగర్‌లో కొర్ని యాదగిరి గురుస్వామి ఆధ్వర్యంలో 18వ అయ్యప్పస్వామి మహాపడి పూజ అంగ రంగ వైభవంగా జరిగింది.తెల్లవారుజామున గణపతిహోమం పూజలను కేశవ గురుస్వామి నిర్వహించారు. అనంతరం మహాపడి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా, చూడ ముచ్చటగా కొనసాగింది. అయ్యప్ప స్వామికి అభిషేకం, పుష్పరచ్చాన మహాపడిపూజలను చేశారు.పురానాపూల్ ఓం సాయి భజన మండలి పెంజర్ల శ్యామ్‌కుమార్ బృందంచే అయ్యప్పస్వామి ప్రత్యేక భజన గీతాలను ఆలపించారు.ఈపూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్,ఐతన్ జైహింద్‌యాదవ్‌లు స్వామికి ప్రత్యేకపూజలు చేశారు.భక్తులకు అన్నదానం చేశారు.

లాలాపేట్ కమాన్‌కు మరమ్మతులు చేపట్టాలని డిప్యూటీ స్పీకర్‌కు వినతి

డిప్యూటీ స్పీకర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న చింతల కృష్ణస్వామి

తార్నాక, డిసెంబర్ 23 ప్రభాతవార్త: పురాతన శిథిలావస్థకు చేరిన లాలాపేట్ కమాన్‌కు మరమ్మతులు చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతల కృష్ణ స్వామి డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్‌కు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిదంగా జాతీయ జెండా పండుగలను ఈ కమాన్‌పైనే జెండాను స్థానికులు ఎగురవేస్తారని ఆయనకు వివరించారు. కమాన్ చుట్టు మట్టి, చెట్లు, పిచ్చిమొక్కలు పెరిగాయని దానిని మరమ్మతులు చేపట్టాలని ఆయన డిప్యూటీ స్పీకర్‌ను కోరారు. అందుకు పద్మారావుగౌడ్ సానుకూలంగా స్పందించినట్లు కృష్ణస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ ప్రత్యేకత : ఎమ్మెల్సీ ఎల్.రమణ

విద్యార్థులు తయారుచేసిన వంటకాలు పరిశీలిస్తున్న ఎల్.రమణ

హైదరాబాద్, డిసెంబరు 23,ప్రభాతవార్త: భిన్నత్వంలో ఏకత్వం మన భారతదేశ ప్రత్యేకత అని ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. క్రిస్మస్, ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం బేగంపేట్‌లోని హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇనిస్టిట్యూట్ చెఫ్‌లు, కాలేజీ విద్యార్థులు కలిసి 29 రాష్ట్రాలకు చెందిన సుమారు 600రకాల సాంప్రదాయ వంటకాలను వండి భారతదేశపటంపై అందంగా పేర్చారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ రమణ వాటిని వీక్షించి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈసంద ర్భంగా రమణ మాట్లాడుతూ కలినరీ విద్యార్థులు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ అన్ని రాష్ట్రాలకు చెందిన వంటకాలను ఒకేచోట ఏర్పాటు చేయడం సంతోషకరమని ఆజాదీకా అమృత మహోత్సవాల్లో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీ యమన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్ సుధాకర్, అక్షయ్‌కులకర్ణి, ప్రవీణ్ పాల్గొన్నారు.

తాత్కాలిక భవనంలోకి ప్రభుత్వ ఆసుపత్రి తరలింపు

సామాజిక భవనంలో వైద్య సేవలు

అల్వాల్, డిసెంబరు 23 ప్రభాతవార్త: ఓల్డ్‌అల్వాల్ ప్రభుత్వ ఆసుపత్రి సేవలు తాత్కాలికంగా ఇకపై వెంకటాపురం కొత్తబస్తీ సామాజిక భవనంలో కొనసాగుతాయని ప్రధాన వైద్యురాలు లక్ష్మీ ప్రసన్న తెలిపారు. నూతన భవనం నిర్మాణం నేపథ్యంలో ఆరు నెలలు పాటు తాత్కాలిక భవనంలోనే వైద్య సేవలు అందిస్తామని వివరించారు. కోటిన్నర రూపాయలుతో ఓల్డ్ అల్వాల్‌లో నూతన ఆసుపత్రి నిర్మాణం చేపట్టనున్నారు. రోగులు ఇకపై కొత్త బస్తీ పిజెఆర్ చౌరస్తా వద్ద ఉన్న సామాజిక భవనం వద్దకు రావాలని డాక్టర్ ప్రసన్న లక్ష్మీ తెలిపారు. ఓల్డ్‌అల్వాల్ ఆసుపత్రిలో కొనసాగిన విధంగానే వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు.

ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : జంపన,మర్రి

చిన్నతోకట్ట కట్టమైసమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి, భానుక మల్లికార్జున్ తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. అమావాస్యను పురస్కరించుకొని శుక్రవారం బోయిన్‌పల్లిలోని చిన్నతోకట్ట కట్టమైసమ్మ దేవాలయం, బాపూజీ నగర్ శ్రీ దేవీ నల్లపోచమ్మ దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజలు,అన్నదాన కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలన్నారు. అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయన్నారు. ప్రతి నెల అమావాస్యను పురస్కరించుకొని అన్నదాన ఈ ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు భానుక మల్లికార్జున్, అరుణ్ యాదవ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, పాండు యాదవ్, ఆలయాల నిర్వాహకులు జాజుల క్రాంతి, సాయి, నరిస్సింహ్మ, పెరుక మహేందర్, దశరత్, అజిత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్య పరిష్కారానికి ప్రతి ఒక్కరు సంఘటితంగా పోరాటం చేయాలి

హెచ్ఎఫ్‌నగర్‌లో భవన నిర్మాణ కార్మికుల కార్యాలయం వద్ద గుర్తింపు కార్డులను అందజేస్తున్న అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్‌అహ్మద్

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త : భవన నిర్మాణ కార్మికుల సమస్య పరిష్కారానికి ప్రతి ఒక్కరు సంఘటితంగా పోరాటం చేయాలని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అహ్మద్ అన్నారు. శనివారం అమావాస్య సందర్భంగా హెచ్ఎఫ్‌నగర్ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు తమ హక్కుల కోసం సంఘటితంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం పరిధిలోని కార్మికుల కోసం కార్యాలయ భవనం కోసం స్థలం కేటాయించాలని ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌ను కార్పోరేటర్ సిఎన్‌రెడ్డిని కోరడం జరిగిందన్నారు. తమ కార్మికులు తప్పనిసరిగా యూనియన్ సభ్యత్వం తీసుకుని గుర్తింపు కార్డును పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో చైర్మన్ యాదగిరి, రమేష్ నాయక్, సంఘమేష్, శివాజి, టైసల్ శ్రీను, కొలన్ క్రిష్ణ,ముజీద్, ఫారుక్ పాల్గొన్నారు.

బాచుపల్లిలో బస్తీ దవాఖాన ప్రారంభం

బస్తీ దవాఖానలో వైద్యులతో ఎమ్మెల్యే కెపి వివేకానంద్

నిజాంపేట్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి సాయినగర్ కాలనీలో బస్తీ దవాఖానను శుక్రవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్తీ దవాఖానలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ బస్తీ దవాఖానలను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కమిషనర్ వంశీకృష్ణ, డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఆనంద్, ఎంహెచ్ఓ నిర్మల, మెడికల్ ఆఫీసర్ హర్షిత, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్ కాసాని శిరీష వీరేష్, నిజాంపేట్ ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్కు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ 22వ డివిజన్ ఎన్ఆర్ఐ కాలనీలో పార్కు అభివృద్ధి పనులను శుక్రవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో చిన్నపిల్లల ఆటల సామాగ్రి, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, కమిషనర్ వంశీకృష్ణ, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్ పైడి మాధవి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఐఎన్‌లో ముగిసిన జాతీయ సదస్సు

ప్రజలందరికి న్యూట్రీషన్‌పై అవగాహణ అవసరం : ఎన్ఐఎన్ డైరెక్టర్ డా. హేమలత

సదస్సులో మాట్లాడుతున్న సైంటిస్టులు

తార్నాక, డిసెంబర్ 23 ప్రభాతవార్త: ప్రజలందరికి న్యూట్రీషన్‌పై అవగాహణ అవసరం అని ఎన్ఐఎన్ డైరెక్టర్ డా. హేమలత పేర్కొన్నారు. సుస్థిరమైన, ఆరోగ్య కరమైన ఆహారం.. అందరికి ఆరోగ్యం అనే నినాదంతో తార్నాకలోని ఎన్ఐఎన్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన న్యూట్రిషన్ సొసైటీ ఆఫ్ ఇండియా 54వ వార్షిక సదస్సు శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఎన్ఐఎన్ డైరెక్టర్ డా. హేమలత మాట్లాడుతూ దేశం మొత్తంలో పౌష్టికాహారంపై ప్రతి సంవత్సరం తీసుకువస్తున్న నూతన ఆవిష్కరణలను అందరికి తెలియజేసేందుకు వార్షిక సదస్సు నిర్వహించినట్లు చెప్పారు.గ్రామీణ ప్రాంతాల వారికే కాదు చదువుకున్న వారికి కూడా న్యూట్రీషన్ హెల్త్ సైన్స్ గురించి అవగాహణ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బ్యాలెన్స్‌డ్ డైట్ అవసరం అన్నారు. మెడిసిన్స్ కాకుండా రోజువారి తీసుకునే ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, నట్స్ తదితర వాటిని తీసుకోవడంతో నాన్‌కమ్యూనికేబుల్ డిసిజెస్‌ను నియంత్రించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డా. దినేష్ సైంటిస్టులతో పాటు విద్యార్థులు, వివిద రంగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యద్వారానే ఏదైన సాధించవచ్చు

మహాలక్ష్మీరామన్‌గౌడ్ పిలుపు

పాఠశాల ప్రిన్సిపల్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, డిసెంబరు 23 ప్రభాతవార్త: విద్య ద్వారానే ఏ సాధించవచ్చునని, విద్యలేని వారు వింత పశువుతో సమానమని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీ రామన్‌గౌడ్ చెప్పారు. ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించాలని, విద్య ద్వారా విజయాలను సాధించి మనుగడ కోనసాగించాలని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని, వారిని ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆమె చెప్పారు. శుక్రవారం హిమాయత్‌నగర్ డివిజన్‌లోని ఒక ప్రభుత్వ పాఠశాలను పిఎంశ్రీ పథకం కిందికు తీసుకురావాలని ప్రిన్సిపల్‌కు వినతి పత్రం అందజేసి ఆమె మాట్లాడారు. ఈ పథకం ద్వారా పాఠశాలల రూపురేఖలు మారుతాయని, నూతన విద్యా పాలసీ-2022 ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పడుతుందన్నారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 14,800 పాఠశాలల అధునీకరణ జరిగిందని, 18 లక్షల మందికిపైగా విద్యార్థులకు లబ్ధి చేకూరిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం వచ్చే ఐదేళ్ళలో కేంద్రం 27,500 కోట్లు ఖర్చు చేయనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింగ్‌ముదిరాజ్, మహేష్ పాల్గొన్నారు.

రామ్‌నగర్ వాసవీ సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

చిక్కడపల్లి, డిసెంబరు 23 ప్రభాతవార్త: రామ్‌నగర్ వాసవీ సేవా సమితి అధ్యక్షుడు వాడకట్టు రాజు ఆధ్వర్యంలో శుక్రవారం రామ్‌నగర్ క్రాస్‌రోడ్స్‌లో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ మల్లంపేట రమేశ్‌రామ్ హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా కేంద్ర ఫిలింసెన్సార్ బోర్డు సభ్యుడు బుక్క రమేశ్, తెలంగాణ సి అండ్ ఎఫ్ అసోసియేషన్ కోశాధికారి గంప మల్లేశం, ఫార్మ సి అండ్ ఎఫ్ డిస్ట్రిబ్యూటర్ జిల్లా గౌరన్నతో పాటు సమితి కన్వీనర్ కాసనగొట్టు రాజశేఖర్‌గుప్త, సమితి ప్రధాన కార్యదర్శి చల్లా శివకుమార్, కోశాధికారి గంజి శ్రీనివాసరావు, కన్వీనర్‌లు నేతి సత్యనారాయణ, ఆంజనేయులు,ఎర్రం శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేవాలయం కమిటిని ఏర్పాటు చేయాలి

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ స్థానికులతో చర్చిస్తున్న దృశ్యం

చార్మినార్,డిసెంబరు 23 ప్రభాతవార్త : జియాగూడలోని శ్రీ రంగనాథస్వామి మందిరంలో జనవరి నెల రెండవ తేదీన జరగనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు దేవాలయంలో పాలక మండలిని ఏర్పాటు చేయాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ దేవాదాయ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.పురానాపూల్‌లో జియాగూడకు చెందిన శ్రీధర్‌తో పాటు పలువురితో కలిసి శ్రీ కాంత్ సమావేశమై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తు సౌకర్యార్థం దేవాదాయ శాఖాధికారులు వెంటనే పాలక మండలి కమిటిని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై ప్రజలంతా దృష్టి పెట్టాలి

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ఏడో వార్డు కార్పోరేటర్

బండ్లగూడ జాగీర్‌లోని ఏడో వార్డులో జరిగిన శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్న కార్పోరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్

నార్సింగి, డిసెంబర్ 23 ప్రభాతవార్త : పరిసరాల పరిశుభ్రతపై ప్రజలంతా ప్రత్యేక దృష్టి పెట్టాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ఏడో వార్డు కార్పోరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఏడో వార్డులోని రాక్‌హిల్స్ కాలనీ, బాలాజా పాపాలాల్ స్వీట్‌హౌస్ రోడ్డు, సన్‌సిటీ గుట్ట, రాధానగర్ ఫేజ్-2, రాధానగర్, కేకే-3, పద్మశ్రీహిల్స్ కాలనీ, తిరుమల గార్డెన్, నర్సారెడ్డి కాలనీ, డాక్టర్స్ కాలనీలలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి యాదవ్ మాట్లాడుతూ అపరిశుభ్ర వాతావరణం వల్లనే అంటు వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. మన ఇళ్లలో నీరు, చెత్త నిలువ ఉండకుండా చూడాలని, ఒకవేళ నిల్వ ఉంటే వెంటనే శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఏ ప్రాంతంలో అయినా చెత్త పేరుకుపోయినా, డ్రైనేజి పొంగినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తానని కార్పోరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నదీం, కిషోర్‌రెడిడ, మస్తాన్ అలీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, జవాన్లు మల్లేష్, సురేష్, యాదగిరి, సుభాష్, నరఏందర్, రామానుజులు, కృష్ణ, వెంకటేష్, గిరి, తౌఫిక్, లక్ష్మీనారాయణ, జగన్, శ్రీధర్, రాము పాల్గొన్నారు.

ఎస్ఓఎస్ పాఠశాలలో కన్నుల సెమీ క్రిస్మస్ వేడుకలు

వట్టినాగులపల్లిలోని ఎస్ఓఎస్ పాఠశాలలో జరిగిన సెమి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న గండిపేట్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మ

నార్సింగి, డిసెంబర్ 23 ప్రభాతవార్త : గండిపేట్ మండలం వట్టినాగులపల్లిలో ఉన్న ఎస్ఓఎస్ పాఠశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ వేడుకలకు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు, అధ్యాపకురాళ్లకు నూతన వస్త్రాలు అందజేశారు. అలాగే చాక్లెట్లు పంపిణీ చేసి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండగలు మన సంస్కృతిని భావి తరాలకు అందించేందుకు ఉపకరిస్తాయన్నారు. ప్రపంచానికి శాంతిని ఉపదేశించిన దేవుడు ఏసు ప్రభువు అని తెలిపారు. యుద్దాలు, కుట్రలు, విద్వేషాలతో ప్రాణికోటి అంతరించిపోతుందని, శాంతియుత జీవనం సాగిస్తే అందరం ప్రశాంత జీవనంను గడుపుతామని ఏసుక్రీస్తు ఉపదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరం ప్రియరాజు, రామేశ్వరం హరికాంత్, రామేశ్వరం రోహిత్, బిక్షపతి యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌తో బాధపడుతున్న పేద వృద్ధురాలికి అండ

సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైశ్వాల్

యాదమ్మ ఆరోగ్య పరిస్థితి పట్ల డాక్టర్‌తో మాట్లాడుతున్న రాధిక జైశ్వాల్

నాంపల్లి, డిసెంబరు 23 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మెట్రో పాలిటన్ న్యాయసేవాధికార సంస్థకు అందించిన సమాచారం మేరకు మెట్రో పాలిటన్ న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్-సెషన్స్‌జడ్జి పాపి రెడ్డి అధ్యక్షతన, మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి రాధిక జైశ్వాల్ నగరంలోని మూసారంబాగ్ వృద్ధులు, వికలాంగ మహిళల ప్రభుత్వ గృహంలో ఉంటున్న వృద్ధ, అంధుడైన భర్త తప్ప ఎవ్వరూలేని తీవ్రమైన యుటేరెస్ క్యాన్సర్‌తో బాధపడుతున్న యాదమ్మ అనే పేద, అంధ వృద్ధురాలికి నాల్సా (లీగల్ సర్వీసెస్ టూ సీనియర్ సిటిజెన్స్) స్కీమ్, 2016 కింద ప్రక్రియను ప్రారంభించారు. పాపిరెడ్డి సూచనల మేరకు జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్‌ని, వారు బంజారాహిల్స్‌లోని బసవతా రకం ఇండో అమెరికన్ క్యాన్సర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ని సంప్రదించడం జరిగింది. ఆస్పత్రి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ వెంకట్ క్యాన్సర్ పేషెంట్ రిపోర్టుతోపాటు రాసిన లెటర్‌ను పరిశీలించి డా. రాజు ఆ వృద్ధురాలికి మొదటి సర్జరీని 16న నిర్వహించి ఈరోజు డిశ్చార్జ్ చేశారు.

ప్రాచీన వ్రాతప్రతులను పాఠ్యాంశాలు పెట్టాలి : పాలెపు సుబ్బారావు

నాంపల్లి, డిసెంబరు 23 ప్రభాతవార్త : విద్యావ్యవస్థలో ప్రాచీన వ్రాతప్రతులపై అవగాహనకు విద్యార్థులకు వాటిని పాఠ్యాంశాలుగా ప్రవేశ పెట్టాలని, తద్వారా భావితరాలకు పురాతన నాగరికత, సంస్కృతులను అందించే అవకాశముంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రాచ్య వ్రాతప్రతుల పరిశోధనా సంస్థ డైరెక్టర్ డా. పాలెపు సుబ్బారావు అన్నారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని సమావేశ మందిరంలో విశ్వవిద్యాలయ చరిత్ర, సంస్కృతి, పర్యాటకశాఖల క్షాన ప్రాచీన వ్రాతప్రతులపై ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన శాసనాలలో తాళపత్ర గ్రంథాలలో తెలిపే ఆధ్యాత్మిక విషయాలనే ప్రాచీన వ్రాతప్రతులుగా భావించడం సరికాదని, మన పూర్వీకులు సమాజంలోని సమస్యల పరిష్కారాలతోపాటు అనే వైజ్ఞానిక విషయాలను వ్రాతప్రతుల్లో పొందుపర్చారని తెలిపారు. కనీసం 75ఏళ్ల పూర్వం సమాజహితం కోసం సంస్కృతి, నాగరికతలకు సంబంధించిన విషయాలు వ్రాయబడి అముద్రితంగా ఉంటే వ్రాతప్రతులను ప్రాచీన వ్రాతప్రతులుగా గుర్తిస్తారని, జాతీయ పాండులిపి సంస్థ ద్వారా వ్రాతప్రతుల సనాతన భారతీయ ప్రాచీన లిపిలపై అధ్యయనం జరుగుందని విశదీకరించారు. తమ పరిశోధనా సంస్థలో అతి అరుదైన వ్రాతప్రతులను ఔత్సాహికులకు అందుబాటులో ఉంచామని, వాటిపై పరిశోధన చేయొచ్చన్నారు. 18రకాల వ్రాతప్రతులపై పవర్‌పా యింట్‌తో సవివరంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి హిస్టరీ కాంగ్రెస్ పూర్వ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ చరిత్రకారుడు ఆచార్య జి.వెంకటరామయ్య అధ్యక్షోపన్యాసంలో ప్రాచీన వ్రాతప్రతులపై లోతైన అధ్యయనం చేయాల్సిన అవసరముందని, అందుకు అనుభవజ్ఞులైన చరిత్రకారులను, పురావస్తు నిపుణుల సహకారాన్ని పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ సదస్సులో విశ్వవిద్యాలయ చరిత్ర, సంస్కృతి, పర్యాటకశాఖ విద్యార్థులతోపాటు పలువురు అధ్యాపకులూ పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు శక్తివంచనతో కృషి చేయాలి : పన్నాల హరీష్‌రెడ్డి

సమావేశానికి వచ్చేస్తున్న హరీష్‌రెడ్డి, రాజేశ్వరరావు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 23, ప్రభాత వార్త : భారతీయ జనతా పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గంలో పటిష్ట పరిచేందుకు కార్యకర్తలు నాయకులు శక్తివంచనతో తమవంతు కృషి చేయాలని మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి సూచించారు. శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్‌బి కాలనీ డివిజన్‌లో బిజెపి అధ్యక్షులు గంధం రాజు ఆధ్వర్యంలో బూతుస్థాయి అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పన్నాల హరీష్‌రెడ్డి, బిజెపి నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, ప్రీతంరెడ్డి, రేవతి, నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, డిసెంబరు 23 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 24వ తేదీ శనివారం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు శివరాంపల్లి నేషనల్ పోలీస్ అకాడమీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయన్నుట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరు హరినాథ్ చారి తెలిపారు. గగన్‌పహాడ్ గ్రీన్ విచ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు లక్ష్మీగూడ, రాజీవ్ గృహకల్ప, బృందావన్ కాలనీ, వాంబే కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ తదితర బస్తీలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీరు జుబేరుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
కొటేషన్ ప్రకటన

కొటేషన్ ప్రకటన నం. EE/LBNR/LBNZ/4/2022-23, తేదీ: 22.12.2022

పేర్కొనిన సంస్థల నుండి దగ్గర సంతకందారునకు 27.12.2022న ముందుగా చేరునట్లుగా సీల్డు కొటేషన్లు ఆహ్వానింపబడుచున్నది. కొటేషన్లు 27.12.2022న మ.3.00గం.ల వరకు స్వీకరింపబడతాయి మరియు అదేరోజున సా.4.00గం.లకు తెరువబడతాయి. ఇతర వివరములను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి నుండి కార్యాలయ వేళలందు పొందవచ్చును. వ.నెం.1 ఐటమ్ వివరణ: (1) విలువ మరియు రవాణా మొత్తాలు అన్ని ఛార్జీలు కలుపుకొని సిల్కకుల్ బర్డ్: 2005 ప్లాస్టిక్ మిడ్ బ్యాక్ ఆర్మ్ ఛైర్, 100% పాలీ ప్రొపలీన్ మెటీరియల్‌తో సైజు (సెం.మీ.57.2W x57.0Dx78.0 H) కొలతలు గల దా

నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యం : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ చింతల అరుణ

ఎల్.బి.నగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త : అభివృద్ధి పనుల విషయంలో రాజీ పడే సమస్య లేదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నాగోల్ డివిజన్ పరిధిలో రూ.4.62 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిచబోయే సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులకు వారి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం వందల కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామన్నారు.నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేస్తామన్నారు. నియోజకవర్గ అబివృద్ధే తన లక్ష్యం అని తెలిపారు. పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు తూర్పాటి చిరంజీవి, తూర్పాటి కృష్ణ, నాగోల్ సుధాకర్‌చారి, కట్టా ఈశ్వరయ్యగౌడ్, గణేష్‌యాదవ్, తూర్పాటి కృష్ణ, మహేందర్, జంగయ్య, శిల్పరెడ్డి, సతీష్‌యాదవ్, రంజిత్‌గౌడ్,యాదగిరి, పద్మారెడ్డి, వినోద్‌రెడ్డి, దప్పు రాజు, రావుల శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్ గౌడ్, రాఘవచారి, నరేందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సభతో మంత్రుల బెంబేలు

ఉప్పల్‌లో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న టిడిపి మేడ్చల్ ఇంచార్జీ అశోక్‌కుమార్‌గౌడ్, శేఖర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్,డిసెంబరు 23 ప్రభాతవార్త : టిడిపిప్రభుత్వ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని టిడిపి మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జీ కందికంటి అశోక్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జరిగిన టిడిపి శంఖారావం సభకు ప్రజలు భారీ ఎత్తున తరలిరావడంతో బిఆర్ఎస్ నేతలతో వణుకు మొదలైందన్నారు. బిఆర్ఎస్ నేతలు అభద్రతాభావంతో టిడిపి అధినేత చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారన్నారు. టిడిపి నిర్వహించిన సభ ఒకఆరంభం మాత్రమేనని, రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా భారీ బహిరంగసభకు నిర్వహిస్తుందన్నారు. సిఎం కెసిఆర్, మంత్రులకు రానున్న రోజుల్లో పదవి గండం తప్పదన్నారు. కార్యక్రమంలో ఉప్పల్, చిలుకానగర్ డివిజన్ అధ్యక్షులు తిక్క ప్రకాష్, పబ్బతి శేఖర్‌రెడ్డి, నేతలు వెంకట్‌గాంధీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణ ఒలంపియాడ్‌లో ఘనంగా రైతు దినోత్సవం

రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విద్యార్థులు

సరూర్‌నగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: మాజీ ప్రధాని, రైతు బాంధవుడు స్వర్గీయ చౌదరిచరణ్‌సింగ్ జయంతి సందర్భంగా మీర్‌పేట్‌లోని నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో జాతీయ రైతుదినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతు వేషధారణలో అలరించారు. అదే విధంగా సాంస్కృతికకార్యక్రమాలు, నృత్యాలు, నాటికలు, పంటలు పండించే విధానం, రైతుల కష్టనష్టాలను చక్కగా వివరించారు. వేడుకలసందర్భంగా హాజరైన డిజిఎం గోపాల్ రెడ్డి, ఎజిఎం రవీంద్రబాబు, ప్రలు మాట్లాడుతూ రైతుల ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాబ్జి, ఈ ఛాంప్స్ పర్యవేక్షణాధికారి వీణ, అకాడమిక్ డీన్ రాజేందర్, ఎఒ మాధవి, విపి ధరణి, ధనలక్ష్మి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బేతేలు చర్చిలో కానుకల పంపిణీ

క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న పద్మారావు

సైదాబాద్, డిసెంబరు 23 ప్రభాతవార్త: క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందజేసు ్తన్న కానుకలను సైదాబాద్ కాలనీలోని బేతేలు చర్చిలో నిర్వాహకులు డాక్టర్ కె.ఆర్. పద్మారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ మానవాళికి శాంతి సందేశాన్ని అందిస్తుందన్నారు. ప్రభుత్వం క్రిస్మస్ కానుకలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న ఉపేందర్‌రెడ్డి తదితరులు

ఎల్.బి.నగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో జియాన్ గాస్పల్ మినిస్ట్రీస్ సెమీ క్రిస్మస్ సంబరాలు పాస్టర్ అమృత్ డేవిడ్, ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మిని క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు క్రిస్మస్ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లేటి కిరణ్‌కుమార్, కళ్యాణ్‌యాదవ్, జీవన్, నవీన్, డేవిడ్, జాన్, కాళిదాసు, అనుదీప్, వరుణ్ పాల్గొన్నారు.

క్రిస్టియన్ మైనార్టీల అభ్యున్నతికి కృషి

క్రిస్మస్ కానుకల పంపిణీలో పాల్గొని ప్రసంగిస్తున్న మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, గంధం జ్యోష్ణ తదితరులు

రామంతాపూర్, డిసెంబరు 23 ప్రభాతవార్త : క్రిస్టియన్ మైనార్టీల అభ్యున్నతికి తమ వంతు చేయూత అందిస్తామని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రామంతాపూర్ పూనం భవన్ పంక్షనహాల్‌లో బొంతు రామ్మోహన్, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో క్రిస్టియన్లకు కానుకలు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ప్రకాష్, సత్యం, మధు, రవీందర్‌రెడ్డి, జాన్ ముల్లార్, రాజ్‌కుమార్, పాల్, సామ్యూల్, జనార్దన్, చంద్రమోహన్, సురేష్‌పాల్, డివిజన్ బిఆర్ఎస్ నేతలు పాల్వాయి మధుసూధన్‌రెడ్డి, కొప్పు నర్సింగ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, సంధ్య, జానకి, కుర్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవు : కమిషనర్

లాన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

హయత్‌నగర్, డిసెంబరు 23 ప్రభాతవార్త: పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవని పెద్దఅంబర్ పేట మున్సిపాలిటీ కమిషనర్ రామాంజుల రెడ్డి సిబ్బందిని హెచ్చరించారు. మున్సిపాలిటీ 9వ వార్డు పరిధిలోని శ్రీ సాయి కుటీర్, సూర్యవంశికాలనీ, శ్రీనగర్ కాలనీలలో ఆయన శుక్రవారం కౌన్సిలర్ చల్లూరి మురళీధర్‌రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ప్రధాన రోడ్లతోపాటు కాలనీరోడ్లలో చెత్తను ఎప్పటికపుడు చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డి కమిషనర్‌ను కోరారు. చెత్త డంపింగ్ చేసే చోట్ల పందుల సంచరిస్తున్నాయని, పందుల సమస్యను పరిష్కరించాలన్నారు. కాలనీలో తొల గించే చెట్ల కొమ్మలను సిబ్బంది తీసుకువెళ్లడం లేదని చెత్త సేకరణ ఆటోలు సైతం వారానికి ఒకసారి వస్తున్నాయని కాలనీవాసులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై కమిష నర్ స్పందిస్తూ చెత్త సేకరణ, పందుల సమస్య పరిష్కారా నికి చర్యలు తీసుకుంటామన్నారు. సాయికుటీర్‌లో అభివృద్ధిపరిచిన పార్కును, వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించిన కమిషనర్ కాలనీవాసులను అభినందించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మధుసూధన్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

లిటిల్ ల్యాంబ్‌లో క్రిస్మస్ కానుకల పంపిణీ

కానుకల పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాగుల తదితరులు

వనస్థలిపురం, డిసెంబరు 23 ప్రభాతవార్త: వనస్థలిపురంలోని లిటిల్ ల్యాంబ్ చర్చిలో ప్రభుత్వం నుండి వచ్చిన క్రిస్మస్ కానులకను డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ సుదర్శన్‌రావు, సుకుమార్, టి.ఎస్.బాబూరావు, ఎన్.జాన్, సురేష్‌కుమార్, జార్జి ముల్లర్, కాంత రమేష్, ఏలియా, గౌతమ్, బ్రెస్టో, జాన్ కెనడీ, వనస్థలిపురం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, కొలిశెట్టి సంజయ్‌కుమార్, మిట్టా రామ్మోహన్, లక్ష్మీనారాయణ, రాజు, పలు చర్చిల ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అండగా ఉంటాం

తైక్వాండో పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

మలక్‌పేట, డిసెంబరు 23 ప్రభాతవార్త: క్రీడాకారులకు అండగాఉంటామని ఛైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ సహకారంతో దిల్‌సుక్‌నగర్ నోబుల్ డిగ్రీ కళాశాల ఆధ్వర్ యంలో తైక్వాండో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోబుల్ డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థులతోపాటు నగరంలోని సుమారు 15 కళాశాలలకు చెందిన విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. ప్రభుత్వం తైక్వాండో పోటీలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటియు, ఐసిటి ప్రొఫెసర్లు సత్యనారాయణ, దీపిక, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాముయాదవ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బాబు, సోమేష్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణ డీలర్ల అక్రమాలు అరికట్టాలి : సిపిఐ

ఉప్పల్, డిసెంబరు 23 ప్రభాతవార్త : ఉప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ దుకాణాలలో ఆహార భద్రత కార్డులు ఉన్న లబ్దిదారులకు నెలవారి బియ్యం, గోదుమలు తప్ప ఇతర ఏ వస్తువులు విక్రయించరాదని, కాని డీలర్లు నిబంధనలు ఉల్లఘిస్తూ యధేచ్ఛగా కిరాణా సరుకులు విక్రయిస్తున్నారని సిపిఐజిల్లా షహాయ కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం రేషన్ డీలర్ల దోపిడీ అరికట్టాలని ఆరోపిస్తూ ఉప్పల్ పౌరసరఫరాశాఖ అధికారి శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్‌రెడ్డి, మండల కార్యదర్శి పి.రామనారాయణలు మాట్లాడుతూ రేషన్ దుకాణాలలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో డీలర్లు దోపిడీలకు పాల్పడుతున్నారని, రేషన్ బియ్యం అక్రమంగా విక్రయాలు చేస్తున్నారన్నారు. ప్రతి నెల రెండు కిలోల గోదుమలు ఇవ్వాలని, కిలో కేవలం రూ.7కే ఇవ్వాల్సి ఉండగా అధిక ధరలు వసూలు చేస్తున్నారన్నారు. అర్హులైన వారందరికి తెల్లరంగు కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, జిల్లా అధ్యక్షుడు సత్యప్రసాద్, మండల కార్యవర్గ సభ్యులు ఎన్.నరసింహా, బొడ్డుపల్లి కృష్ణ, సుగుణ, ఉష, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చేతుల మీదుగా మీర్‌పేట్‌లో చెక్కులు, క్రిస్మస్ కానుకల పంపిణీ

కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, క్రిస్మస్ కానుకలు పంపిణీ చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్‌లో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కులు, క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ కానుకల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో కమీషనర్ చిట్టి నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి లబ్ధిదారులకు చెక్కులను, క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పీవీ ఆశయాలు నెరవేర్చాలి : చిలుక

పీవీకి నివాళులర్పిస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి, పున్న గణేష్

ఎల్.బి.నగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త : మాజీప్రధాని పివి నరసింహారావు ఆశయాలు నెరవేర్చాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్‌అధ్యక్షులు పున్న గణేష్‌నేత పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ అల్కాపురికాలనీ చౌరస్తాలో భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు వర్ధంతి సందర్భంగా పీవీ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ శివ, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నానవాల జ్ఞానేశ్వర్‌యాదవ్, బొడ్డుపల్లి మహేందర్, పగుడాల శ్రీశైలం, కళ్యాణ్, అప్రాప్, పవన్, నగేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించాలి: సైంటిస్టు సుధాకర్‌రావు

సైన్స్ ఎక్స్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్

సరూర్‌నగర్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్ మీర్‌పేట్‌లోని భాష్యం స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎడ్యు ఎక్స్‌కు కేంద్ర రక్షణ పరిశోధన సంస్థ డిఎంఆర్ఎల్ సైంటిస్టు సుధాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్స్‌ను తిలకించిన ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో ప్రతిభ ఉంటుందని ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. ప్రముఖ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్, ప్రఖ్యాత శాస్త్రవేత్త ఎపిజె అబ్దుల్ కలాం గొప్పతనాన్ని వివరించిన ఆయన వారిని ఆదర్శం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్రవంతి, లిటిల్ ఛాంప్స్ ప్రిన్సిపాల్ శృతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి : ట్రాఫిక్ అదనపు ఇన్‌స్పెక్టర్ నాగమల్లు

విద్యార్థులు ప్రదర్శించిన అంశాలను తిలకిస్తున్న ట్రాఫిక్ అదనపు ఇన్‌స్పెక్టర్ నాగమల్లు, ప్రిన్సిపల్ పల్లవి తదితరులు

మలక్‌పేట, డిసెంబరు 23 ప్రభాతవార్త: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎల్‌బినగర్ ట్రాఫిక్ అదనపు ఇన్‌స్పెక్టర్ నాగమల్లు, భాష్యం విద్యా సంస్థల జడ్ఇఒ అంకమ్మరావులు పేర్కొన్నారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజం జయంతి సందర్భంగా దిల్‌సుక్‌నగర్ భాష్యం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి వారు హాజరై విద్యార్థులు సబ్జెక్ట్‌లకు సంబంధించిన పలు ప్రాజెక్టులను వారు తిలకించారు. ఈ సందర్ భంగా వారు మాట్లలడుతూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ పల్లవి, భానుమతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

కార్పొరేటర్ రాజ్యలక్ష్మిని సన్మానిస్తున్న చర్చి సభ్యులు..

నేరెడ్‌మెట్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: ప్రశాంతమైన వాతావరణంలో క్రిస్మస్‌పండుగను నిర్వహించుకోవాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యాసం రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని జెకె కాలనీ ప్రేయర్ పవర్ చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రిస్మస్ పండుగ సమయంలో ప్రతి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శం అబ్రహం, ఈ సైకిల్, శాంతమ్మ, నాయకులు సర్వేష్ యాదవ్, సాయిసురేష్, సోమనాథ, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

హబ్సిగూడ నుంచి ఎల్‌బినగర్ వరకు మాడల్ కారిడార్..! వాకింగ్, సైకిల్ ట్రాక్‌ల ఏర్పాటు : మంత్రి కేటిఆర్ ఆదేశాలు

హబ్సిగూడ రోడ్డులో మాడల్ కారిడార్ పనులను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ పంకజ, ఎస్ఇ అశోక్‌రెడ్డి అధికారులు ఇన్‌సెట్‌లో మాడల్ కారిడార్ నిర్మాణం నమునా దృశ్యం.

ఉప్పల్, డిసెంబరు 23 ప్రభాతవార్త : హబ్సిగూడ నుంచి ఎల్‌బినగర్‌వరకు ఇన్నర్ రింగ్ రోడ్డు రూపురేఖలు మారిపోనున్నాయి. మంత్రి కేటిఆర్ ఆదేశాల మేరకు హబ్సిగూడ నుంచి ఎల్‌బినగర్‌చౌరస్తాకు ఇరువైపులా మాడల్ కారిడార్ నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మాడల్ కారిడార్ నిర్మించతలపెట్టిన హబ్సిగూడనుంచి ఎల్‌బినగర్ వరకు ఉన్న రహదారిని ఎల్‌బి నగర్ జోనల్ కమిషనర్ ఎస్.పంకజ, ఎస్ఇ వి.అశోక్‌రెడ్డి, ఎల్‌బినగర్ టౌన్‌ప్లానింగ్ అధికారి ప్రసాద్, ఉప్పల్ సర్కిల్ డిసి అరుణకుమారి, మున్సిపల్ ఇంజనీర్ ఎల్.నాగేందర్, టౌన్‌ప్లానింగ్ అధికారి వెంకటరమణ, హయత్‌నగర్ ఎస్ఇ రమేష్‌బాబు తదితరులు ప్రతిపాధిత రహదారిని పరిశీలించి అధికారులకు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాతుతూ హబ్సిగూడ జంక్షన్ నుంచి ఎల్‌బినగర్ చౌరస్తా వరకు రోడ్డుకిరువైపులా మాడల్ కారిడార్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పనులు వెంటనే ప్రారంభించాలని మంత్రి కేటిఆర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మాడల్ కారిడార్ పనులు ప్రారంభించి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామన్నారు. మాడల్ కారిడార్ అభివృద్ధిలో భాగంగా పాదచారులు నడిచేందుకు ప్రత్యేకంగా పుట్‌పాత్‌లు నిర్మిస్తామని, తద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. అదే విధంగా ఉదయం, సాయంత్రం నడక వ్యాయామం కోసం వాకర్స్‌కు ఉపయోగించుకునేవిధంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. పచ్చదనంతోపాటు, సంతోషకరమైన వాతావరణాన్ని సృష్టించడం, ప్రయాణికులకు పచ్చదనం పెరిగి కాలుష్యం తగ్గుతుందన్నారు. ప్రత్యేక రహదారిపక్కనే సైకిల్‌ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామని, ఒక నిర్దిష్ట భాగంలో సైకిలిస్టులు, ఆటో మోబైల్‌వాహనాలకు ఎంతో ఉపయోగపతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో సైక్లింగ్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని జోనల్ కమిషనర్ పంకజ తెలిపారు. చిన్నవాహనాల రాకపోకలకు సర్వీసు రోడ్డు ఉపయోగపడుతుందని, భారీ వాహనాలకు ప్రధాన రహదారులు ఉపయోగిస్తారని, దీని వల్ల ట్రాఫిక్ సాఫీగా సాగడంతోపాటు, ప్రమాదాలు నివారించేందుకు వీలవుతుందన్నారు. ప్రధాన రహదారులపై ప్రమాదాలు తగ్గించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాగా కొత్త కారిడార్ నిర్మాణంతో హబ్సిగూడ నుంచి ఎల్‌బినగర్ రహదారి దశ మారనుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పార్టీ బలోపేతానికి కృషి : పవన్

ఎల్.బి.నగర్, డిసెంబర్ 22 ప్రభాతవార్త : పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ మహిళా మోర్చ అధ్వర్యంలో శుక్రవారం జరిగిన సమావేశానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట డివిజన్లో బిజెపి బలోపేతానికి కృషి చేయాలని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారందిశగా కలిసి కట్టుగా పనిచేయాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు గీతరెడ్డి, డివిజన్ అధ్యక్షురాలు వైజయంతి, బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచి రాజేష్, మహిళా మోర్చ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, డిసెంబరు 23 ప్రభాతవార్త : ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ డి.శ్రీనివాస్ తెలిపారు. ఉప్పల్ స్వరూప్‌నగర్,శేషసాయికాలనీ, ఎస్ఎన్‌కాలనీ, సౌత్ స్వరూప్‌నగర్, వెంకటేశ్వర టెంపుల్, గాంధీనగర్, నాగదేవత ఆలయం, శ్రీశ్రీనగర్, మల్లికార్జుననగర్, మార్కెట్ ఏరియా, గాంధీ విగ్రహం, శాంతినగర్, సత్యనగర్, హనుమసాయి కాలనీ,ఎసియన్ సినిమా, విజయపురికాలనీ, ట్రైకలర్ అపార్ట్‌మెంట్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి 2 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నేరెడ్‌మెట్, డిసెంబర్ 23 ప్రభాతవార్త: సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని మల్కాజిగిరి అధికారప్రతినిధి జిఎన్‌వి సతీష్‌కుమార్ పేర్కొన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని మౌలాలి డివిజన్‌కు చెందిన మలన్ బేగం గత కొంతకాలంగా హెర్నియావ్యాధితో బాదపడుతున్నారు. పేద కుటుంబానికి చెందిన వారు కావడంతో ఆపరేషన్ కోసం డబ్బులు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవడంతో శుక్రవారం ఎమ్మలే ్య క్యాంపు కార్యాలయంలో ఆయనకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రై. 60వేల చెక్కును ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో సైదులు, ఆటో ఉస్మాన్, నవాబ్, చందు, సంతోష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పి.వి వర్ధంతి వేడుకలు

తార్నాక, డిసెంబర్ 23 ప్రభాతవార్త: మాజీ ప్రధాని పి.వి. నర్సింహ్మారావు వర్ధంతి వేడుకలు తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి పివి. చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పివి ప్రధానిగా ఉన్నప్పుడు దేశం అభివృద్ధి దిశలో ముందు కెళ్లిందన్నారు. మొట్టమొదటి తెలుగు తేజం మన పివి. అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్‌కుమార్, శ్రీకాంత్, శ్రీను, ఆకాష్, ఆనంద్, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి : చెకొలేకార్

మలక్‌పేట,డిసెంబరు 23 ప్రభాతవార్త: కాంగ్రెస్‌పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని టిపిసిసి ప్రధాన కార్యదర్శ